ఎమ్మెల్సీ కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

చంపాపేట, జనవరి 1: నూతన సంవత్సరం-2025 సందర్భంగా బీఆర్ఎస్ మహిళా జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్బీనగర్‌కు చెందిన సుంకోజు కృష్ణమాచారి ఆమె స్వగృహంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి గందాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శివప్రకాశ్, రామ్మోహన్ - ఎల్బీనగర్

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

చర్లపల్లి, జనవరి1: చర్లపల్లి డివిజన్ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామని జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చర్లపల్లికి చెందిన వివిధ కాలనీలకు చెందిన కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవిలను కలిసి స్థానిక మహిళలు పలు సమస్యలను వారికి వివరించారు. అనంతరం వారిని స్థానిక మహిళలు సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా నాయకురాలు నవనీత, సత్తెమ్మ, మున్నీ, చర్ల పల్లికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే దివ్యాంగుల అభ్యున్నతి

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

బడంగ్‌పేట, జనవరి 1 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు ఎమ్మెల్యే ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. అదే విధంగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సంవత్సరం నుంచి ప్రజలకు అంతామంచి జరగాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆపదలో ఉన్న వారికి పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందేదని, ప్రస్తుత ప్రభుత్వం అదే మాదిరిగా అందజేయాలని అన్నారు. దివ్యాంగులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం రద్దు చేసిన నిధులు తిరిగి కేటాయిస్తే నియోజకవర్గంలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

బడంగ్‌పేట : మాజీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళా కార్పొరేటర్లు

మాజీ మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కేక్‌లు కట్ చేసి మిఠాయిలు తినిపించారు. శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్యా బీరప్ప, బీఆర్ఎస్ మీర్‌పేట అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు అర్జున్, దీపికాశేఖర్‌రెడ్డి, శోభాఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, స్వప్నాజంగారెడ్డి, పవన్‌కుమార్, స్వప్నావెంకట్‌రెడ్డి, భారతమ్మ, బీఆర్ఎస్ నాయకులు జలాల్‌పూర్ సునితబాల్‌రాజ్, చంద్రయ్య, గీత, నిర్మల, లలితాజగన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి మంచి రోజులొస్తాయి..

కందుకూరు : బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, పార్టీకి మంచి రోజులు వస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోయారని

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిని మండలంలోని అగర్‌మియాగూడ గ్రామమాజీ ఉప సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా



బడంగ్‌పేట : మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేత కామేశ్‌రెడ్డి

కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాను చాటాలని కోరారు.అనంతరం రేవంత్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన ఈర్ల పల్లి జంగారెడ్డికి బ్యాటరీ సైకిల్‌ను అందజేశారు.మాజీ సీఎం కేసీఆర్ కృషి వల్ల రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో దన్నారం అంజిరెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరు : సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రేవంత్‌రెడ్డి తదితరులు

అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

మేడ్చల్, జనవరి 1: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నరేశ్ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షాను దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అన్నారు. రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలతో బీజేపీ నైజం బయటపడిందన్నారు. అణగారిన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా కలిసి బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనువాద సిద్ధాంతాన్ని నమ్మే బీజేపీకి రాజ్యాంగాన్ని ఎప్పు డూ గౌరవించలేదని విమర్శించారు. లండన్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, గౌరవిస్తున్నారన్నారు. విదేశాల్లో అంబేద్కర్‌ను గౌరవిస్తుంటే దేశంలో మాత్రం అవమానించడం హేయనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు ప్రశాంత్, నర్సింగ్‌రావు, కొమురయ్య, నాయకులు చంద్రశేఖర్, లత, నర్సింగ్‌రావు, నర్సింహ, బాలకిరణ్ తదితరులున్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

అయ్యప్ప ఆలయంలో ఘనంగా లక్ష దీపోత్సవం

మేడ్చల్, జనవరి 1: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు, అయ్యప్ప మాలాదారులు, పట్టణ ప్రజలు పాల్గొని దీపారాధన చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం రాత్రి 8 గంటల వరకు కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా రాజకీయ కమిటీ చైర్మన్‌గా రవిగుప్తా

ఆర్కేపురం, జనవరి 1 : ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా రాజకీయ కమిటీ చైర్మన్‌గా కొత్త రవి గుప్తా నియమిత్తులయ్యారు. బుధవారం తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మండలాలు, డివిజన్లల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నెల 5న ఉదయం 10గంటలకు చంపాపేట్‌లో ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. తన నియామకానికి సహకరించిన తాడేపల్లి వెంకటేశంగుప్తా, గందె సురేశ్, కంటి కిరణ్‌కుమార్, బద్రీనాథ్‌గుప్తాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాశెట్టి ప్రభాకర్, శ్రీనివాస్, రాహుల్‌గుప్తా ఉన్నారు.

కొత్త రవి గుప్తాకు నియామకపత్రాన్ని అందజేస్తున్న అమరవాది లక్ష్మీనారాయణ

మాజీ మంత్రికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న అరవింద్‌శర్మ తదితరులు

ఆర్కేపురం, జనవరి 1 : మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బుధవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, శేఖర్, శ్రీమన్నారాయణ, శ్రీనివాస్, రమేశ్ కురుమ ఉన్నారు.

గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

రామంతాపూర్,జనవరి 1: మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఉప్పల్ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్‌లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భారత్ యువజన సంఘం మొదటి నుంచి అనేక సేవాకార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,యువజన సంఘం నేతలు నర్సింహారెడ్డి,అర్జున్ కార్పొరేటర్లు ప్రభుదాసు, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్,ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో డైరీని ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నేతలు

హిమాయత్‌నగర్,జనవరి1: రాష్ట్రంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు హక్కుల సాధన, పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అన్నారు.బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం, ఏఐటీయూసీ ముద్రించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసు ఫ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్,ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్,కార్యదర్శి జి.వెంకటేశ్, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం మాట్లాడారు.కార్మికుల సంపూర్ణ సంక్షేమాన్ని అందించిన 44 కార్మిక చట్టాలను కేం ద్ర ప్రభుత్వం సవరించి 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్మికుల రక్షణ,ఉద్యోగ భద్రత, చట్టాల అమలు కోసం జరిగే పోరాటాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.ప్రేం పావని,రత్నాకర్,రాష్ట్ర కార్య దర్శి బి.వెంకటేశం,నేతలు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, డిసెంబర్ 1 : కొత్తపేట యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా ఆవిష్కరించారు. బుధవారం కొత్తపేట యాదవ సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్ పవన్‌కుమార్, జోగినిపల్లి వెంకటేశ్‌గుప్తాతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సలహాదారులు కృష్ణయాదవ్, కోశాధికారి సురేశ్‌యాదవ్, గోపాల్‌యాదవ్, మహేశ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మధుయాదవ్, శంకర్‌యాదవ్, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, తదితరులు

విశ్వకర్మ మనుమయ సంఘం నియోజకవర్గ కమిటీ

ప్రధాన కార్యదర్శి శంకరాచారి

చంపాపేట, జనవరి 1 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో చేతివృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన విశ్వకర్మ మనుమయ సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పడకంటి వెంకటాచారి, రాయబండి శంకరాచారి అన్నారు. బుధవారం లింగోజిగూడ డివిజన్ పరిధిలో నిర్వహించిన విశ్వకర్మ మనుమయ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆదిమూల వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లోజు శ్రీనివాసాచారి ముఖ్య అతిథులుగా హాజరై నియోజకవర్గ నూతన కమిటీని నియమించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పడకంటి వెంకటాచారి, రాయబండి శంకరాచారిలకు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సంఘం ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా కమ్మరి, వడ్రంగి కుల సామాజికవర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ముందుకు సాగుతామన్నారు. సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారికి, జిల్లా అధ్యక్షుడికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చిన్నోజు యాదవాచారి, ఉపాధ్యక్షుడు పోలోజు జంగాచారి తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వారిపై కేసు

సైదాబాద్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సింగరేణికాలనీ కాలనీలో మంగళవారం ఆర్ధరాత్రి దాటిన తర్వాత మద్యం అక్రమంగా విక్రయిస్తున్న నలుగురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పలువురి వద్ద మద్యం బాటిళ్లను స్వాధీనపర్చుకున్నారు. అదేవిధంగా సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహానాయక్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్‌చెరువు, చంపాపేట భారత్ గార్డెన్ వద్ద డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించి, మందు బాబులపై కేసులను నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు పాఠశాలే పునాది

ఆర్కేపురం, జనవరి 1 : విద్యార్థుల భవిష్యత్‌కు పాఠశాలే పునాది అని ఎన్ఆర్ఎస్సీ, ఐఎస్ఆర్ఓ శాటిలైట్ స్టేషన్ ఇంజినీర్ గోడి వెంకటరమణ అన్నారు. బుధవారం భాష్యం పాఠశాల దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ 12వ వార్షికోత్సవ వేడుకలను ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక పరిపక్వతతోపాటు శారీరక దృఢత్వం పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. భాష్యం విద్యాసంస్థల సీఈఓ శ్రీచైతన్య మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, నూటికి నూరు శాతం హాజరు కల్గిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల జడ్ఈఓ అంకమ్మరావు, హైస్కూల్ ప్రిన్సిపాల్ పల్లవి, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ భానుమతి తదితరులు ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వెంకటరమణ, చైతన్య

96 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

మలక్‌పేట, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మంగళవారం రాత్రి మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి 96 మందిపై కేసులు నమోదు చేశారు. మంగళవారం రాత్రి పది గంటల నుంచి అర్ధరాత్రి వరకు దిల్‌సుఖ్‌నగర్ మారుతీమందిర్ బస్టాప్, గ్యాన్‌దీప్ టవర్స్ చౌరస్తా వద్ద నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ.. 96 మంది పట్టుబడ్డారు. మొత్తం 12 కార్లు, 84 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 1 : విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డీఈ కేకే రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లెక్చరర్స్ కాలనీ, ఆల్ ఇండియా రేడియో స్టేషన్, హయత్‌నగర్, కల్పంచ, రాఘవేంద్ర కాలనీ, మదర్‌డైరీ, ఆనంద్‌నగర్, కొత్తపేట్, విద్యుత్‌నగర్, మోహన్‌నగర్, లక్ష్మీనగర్ కాలనీ, విజయపురి, ఆర్కేపురం, న్యూ మారుతీనగర్, వీరభద్రనగర్, ఫణిగిరి కాలనీ, సాయి కాలనీ, చిత్రలేఅవుట్, బీరప్ప దేవాలయం, సీతారామపురం, విజయనగర్ కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలి

ఘట్‌కేసర్, జనవరి1: మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వెంటనే చేయాలని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం నాయకులు అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మొండిచేయి చూపిందని ఆయన ఆరోపించారు.

ఆనందోత్సాహాలతో న్యూ ఇయర్ వేడుకలు

సైదాబాద్, జనవరి 1 : మలక్‌పేట నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ శనివారం అర్ధరాత్రి నుంచి యువతీ యువకులు వేడుకలను జరుపుకున్నారు. అదే విధంగా నూతన సంవత్సరం మొదటి రోజును పురస్కరించుకుని ఆలయాలు, చర్చిలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయడంతో భక్తులతో కిటకిటలాడాయి. సైదాబాద్ డివిజన్ పరిధిలోని కరణ్‌బాగ్ కాలనీలో స్థానికులు కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బేతేల్ ప్రార్థనా మందిరంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఆలయాల్లో పూజలు

చంపాపేట : నూతన సంవత్సరం సందర్భంగా కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి బుధవారం భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్. లావణ్య అన్ని సౌకర్యాలు కల్పించారు.

ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలో...

ఎల్బీనగర్ : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తొలి రోజు ప్రత్యేక పూజలు చేశారు. చైతన్యపురి ఫణిగిరికాలనీ వెంకటసాయినగర్ సాయి సన్నిధి దేవాలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎన్. శ్రీనివాస్‌నాయుడు, నర్సింహప్రసాద్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట : కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పలు చర్చిల్లో ప్రార్థనలు..

మలక్‌పేట : పరుల క్షేమాన్ని కోరి ప్రార్థనలు చేయడమే క్రైస్తవమని, బేతనీయ బాప్టిస్టు చర్చి పాస్టర్ రెవరెండ్ సామ్యేల్‌బాబు బైరపోగు అన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని కృష్ణ తులసీనగర్ బేతనీయ బాప్టిస్టు చర్చిలో బుధవారం నూతన సంవత్సరం, చర్చి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. చర్చి కార్యదర్శి షీలాడోరతి బైరపోగు, సంఘ కాపరులు, సుధీర్, ప్రియాంక, భక్తులు పాల్గొన్నారు.

క్రిష్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో

అదేవిధంగా లక్ష్మీనగర్‌లోని క్రిష్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో బుధవారం సంఘ కాపరులు పాస్టర్ ప్రభుచరణ్, పాస్టర్ ఇమ్మాన్యూయేల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

మెన్నోజోయల్ చర్చిలో..

బెత్లహం మెన్నోనైట్ బ్రెత్రెన్ చర్చిలో బుధవారం పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పి.మెన్నోజోయల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఏజే ఏసు, వైస్ చైర్మన్ బ్రదర్ కేకే జాన్సన్, కార్యదర్శి బ్రదర్ పీడీ సుకుమార్, సంయుక్త కార్యదర్శి బ్రదర్ టి.బెన్‌హర్, కోశాధికారి ఎంజే ప్రభుదాస్,జాన్సన్ బెన్నీ పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : ఫణిగిరికాలనీ వెంకటసాయినగర్‌లో సాయినాథుడి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మలక్‌పేట : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ డాక్టర్ మెన్నోజోయల్

మలక్‌పేట : కృష్ణ తులసీనగర్‌లోని బేతనీయ బాప్టిస్టు చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సామ్యేల్‌బాబు, పాల్గొన్న భక్తులు

క్రిష్టియన్ లైఫ్ సెంటర్ చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న పాస్టర్ ప్రభుచరణ్, సంఘకాపరి ఇమ్మాన్యూయేల్, భక్తులు

సర్వీసింగ్ సెంటర్ ముసుగులో కెమికల్ పారబోత

శంషాబాద్ రూరల్, జనవరి 1 : సర్వీసింగ్ సెంటర్ ముసుగులో కెమికల్ వ్యర్థాలను పారబోస్తుండడంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి రైల్వ కమన్ వద్ద హమిదుల్లానగర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన శివసాయి లారీ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేశాడు అయితే అక్కడికి వస్తున్న పెద్దపెద్ద కెమికల్ ట్యాంకర్లను సర్వీసింగ్ పేరుతో వాటిని శుభ్రం చేస్తూ అందులో ఉన్న కెమికల్ మురుగు కాల్వలోకి వదులుతున్నారు.

దాంతో కెమికల్ దుర్వాసనతో చుట్టు పక్కల వారికి కంటిమీద కునుకులేకుండా పోతుంది. సర్వీసింగ్ సెంటర్ పేరుతో కెమికల్ వ్యర్థాలను వదులుతున్న వారిపై సంబ